
ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physics), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 110 మంగళవారం 22-04-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## భారత్ చేరుకున్న జెడి వాన్స్...

### ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం



**న్యూఢిల్లీ,ఏప్రిల్21:** భారత పర్యటనకు వచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దిల్లీ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ– అయ్యారు. ఇరునేతల మధ్య వాణిజ్యం, సుంకాలు, ప్రాంతీయ భద్రతతోపాటు పలు ద్వైపాక్షిక అంశాలు చర్చకు రానున్నట్లు– సమాచారం. అమెరికా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జేడీ వాన్స్ భారత్ పర్యటనకు రావడం ఇదే తొలిసారి. ఆయన వెంట భార్య ఉషా వాన్స్, ముగ్గురు పిల్లలతో పాటు– ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధులు ఉన్నారు. సోమవారం ఉదయం దిల్లీలో దిగిన జేడీ వాన్స్ దంపతులకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వాన్స్ పిల్లలు మీడియా దృష్టిని ఆకర్షించారు. కుమారులు ఇవాన్, వివేక్, కుమార్తె మీరాబెల్ భారతీయ సంప్రదాయ దుస్తుల్లో కన్పించారు. అనంతరం వారు దిల్లీలోని అక్షర్‌ధామ్ ఆలయాన్ని సందర్శించారు. భేటీ అనంతరం వాన్స్ దంపతులు, అమెరికా అధికారులకు ప్రధాని మోదీ ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ట్రంప్ టారిఫ్ దూకుడు వేళ.. ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# తెలంగాణలో పెట్టుబడులకు అవకాశాలు

### ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో సిఎం రేవంత్



**హైదరాబాద్,ఏప్రిల్21:** తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచానికి చాటి చెప్పారు. ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పాలుపంచుకుంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలతో విడివిడిగా సమావేశమైంది. వివిధ రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వారితో చర్చించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్‌పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ, జపాన్‌ల మధ్య ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాల భాగస్వామ్యంగా మార్చుకుందామని పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పనిచేద్దామనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న స్థిరమైన విధానాలు, సులభతర పారిశ్రామిక విధానం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. 'హైదరాబాద్‌కు రండి.. మీ ఉత్పత్తులు తయారు చేయండి.. భారత మార్కెట్‌తో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి చేసేందుకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకొండి..' అని జపాన్ కంపెనీలను సీఎం తెలంగాణకు ఆహ్వానించారు. తెలంగాణకు జపాన్ మధ్య చక్కటి సంబంధాలున్నాయని, ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతోందని ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు. తెలంగాణతో పాటు– ఒసాకా, ప్రపంచంతో కలిసికట్టుగా అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఐటీ–, బయో –టె–క్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే ప్రత్యేకమైన గుర్తింపు సాధించిందని ఐటీ–, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. వీటితో పాటు– ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ రంగాల పరిశ్రమలకు ఉన్న అనుకూలతలను వివరించారు. హైదరాబాద్ లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ–'ని నిర్మిస్తున్నామని, ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీపై ఈ సిటీ ఆధారపడుతుందన్నారు. జపాన్‌కు చెందిన మారుబెని కార్పొరేషన్‌తో ఫ్యూచర్ సిటీలో ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు– చేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ చుట్టూ 370 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్), రేడియల్ రోడ్లతో పాటు– ఆర్ఆర్ఆర్ కు ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) మధ్య ఉన్న జోన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనువైన వాతావరణం ఉందన్నారు. ఎగుమతులకు వీలుగా సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్ట్ ను తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నట్లు– వివరించారు. మూసీ పునరుజ్జీవనంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వే అభివృద్ధి చేసేందుకు టోక్యో, ఒసాకా నగరాలను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని అన్నారు.

# తెలంగాణను కాపాడుకోవడమే మన లక్ష్యం

- కెసిఆర్‌కు, కార్యాకర్తలకు మధ్య వారధిగా ఉంటా
- ఖమ్మం నుంచి ముగ్గురు మంత్రులున్నా సున్నా - ఎమ్మెల్సీ కవిత వెల్లడి



**ఖమ్మం,ఏప్రిల్21:** తెలంగాణను కాపాడటమే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణను కాపాడే బాధ్యత బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు, పార్టీ కార్యకర్తలకు వారధిగా ఉంటానని స్పష్టం చేశారు. సోమవారం జరిగిన సన్నాహక సమావేశంలో కార్యకర్తల సమస్యలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని, ఏ చిన్న అవసరమున్నా తనను కార్యకర్తలు సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కార్యకర్తలను కాపాడు కోవడాన్ని బాధ్యతగా భావిస్తానని స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో తెలంగాణను నెంబర్ వన్‌గా నిలబెట్టిన ఘనత కేసీఆర్‌ది అని ఎమ్మెల్సీ కవిత కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఒక్క సెకండ్ కూడా విశ్రాంతి తీసుకోకుండా కేసీఆర్ పని చేశారని తెలిపారు. సీతారామ ప్రాజెక్టును నిర్మించి 3.5 లక్షల ఎకరాలకు కేసీఆర్ నీళ్లు అందించారని పేర్కొన్నారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ ఉద్యమం పుట్టిందే ఖమ్మం జిల్లా నుంచి అని చెప్పారు. 1969లో ఖమ్మంలో మొదలైన తెలంగాణ ఉద్యమం రాష్ట్రమంతా పాకిందని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ద్రోహి అని విమర్శించారు. భద్రాచలంలో ఉప ఎన్నిక వస్తే గెలుపు బీఆర్ఎస్ పార్టీదే అని చెప్పారు. అలాంటి ద్రోహులను చాలామందిని చూశామని.. కుట్రలను చూశామన్నారు. ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులున్నా మూడు పైసలు తేలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆత్మీయ భరోసా కింద నిరుపేదలకు డబ్బులు ఇవ్వకుండా కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని విమర్శించారు. మన కళ్ల ముందే మన తెలంగాణ ఆగమవుతుంటే చూస్తూ ఊరుకోవద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. అప్పులపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విపరీతమైన అబద్దాలు చెబుతున్నారని తెలిపారు. 2004లో చచ్చిన పీనుగులా ఉన్న కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకొని అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. 2004లోనే తెలంగాణ ఇచ్చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పదేళ్లు ప్రజలను ఏడిపించిందని అన్నారు. వందలాది మంది బిడ్డలను పొట్టనపెట్టు–కొని తెలంగాణ ఇచ్చారు తప్పా ఉట్టిగా ఇవ్వలేదని అన్నారు. లక్షా 60 వేల కోట్లకుపైగా అప్పు తెచ్చిన సర్కారును ప్రశ్నిస్తే బుకాయి స్తున్నారని తెలిపారు. తెచ్చిన రుణాన్ని ఏం చేశారని అడిగితే చెప్పబోమని అంటు–న్నారని పేర్కొన్నారు. తెచ్చిన అప్పులను ఎక్కడ ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. 40 వేల కోట్ల విలువైన భూములను 10 వేల కోట్లకు ప్రభుత్వం తాకట్టు– పెట్టిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 10 వేల కోట్లతో రైతు భరోసా, రుణమాఫీ చేశామని మంత్రులు చెబుతున్నారు కానీ ఇప్పటికీ 60 శాతం మందికి రుణ మాఫీ కాలేదు, 50 శాతం మందికి రైతు భరోసా రాలేదని పేర్కొన్నారు. మరి ఈ 10 వేల కోట్లు– ఎక్కడ పోయినట్లు– అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలని సూచించారు. ప్రస్తుత పాలకులు చూడటానికి తెలంగాణ వ్యక్తుల్లా ఉంటారు... కానీ పనిచేసేది తెలంగాణకు వ్యతిరేకంగా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక కల్లిబొల్లి మాటలు చెప్పింది.. లేనిపోని హామీ ఇచ్చిందని తెలిపారు. అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు.

## అమెరికా వేదికగా ఇసిపై రాహుల్ ఆరోపణలు

- మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై వ్యాఖ్య
- రాహుల్ తీరుపై భగ్గుమన్న బిజెపి
- విదేశీగడ్డపై ఇలాంటి వ్యాఖ్యలా అంటూ విమర్శలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్21:** భారత ఎన్నికల కమిషన్ పూర్తిగా రాజీ పడిందని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అమెరికాలో ఓ కార్యక్రమంలో ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో హాజరైన వోటర్ల గణాంకాలను రాహుల్ ఉటంకిస్తూ ఎన్నికల కమిషన్‌పై విరుచుకుపడ్డారు. యుఎస్ చేరుకున్న రాహుల్ గాంధీ ఆదివారం బోస్టన్‌లో ఒక కార్యక్రమంలో ఆ వ్యాఖ్యలు చేశారు. మామూలుగా చెప్పాలంటే మహారాష్ట్రలో ఉన్న వయోజనుల సంఖ్య కన్నా అధికంగా అసెంబ్లీ ఎన్నికల్లో వోట్లు– పడ్డాయని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ ఆరోపించారు. 'ఎన్నికల కమిషన్ మాకు సాయంత్రం 5.30 గంటలకు వోటింగ్ గణాంకాలు ఇచ్చింది. సాయంత్రం 5.30 గంటలు, రాత్రి 7.30 గంటల మధ్య 65 లక్షల మంది వోటర్లు వోటు– వేశారు. అలా జరగడం భౌతికంగా అసాధ్యం. ఒక వోటర్ వోటు– వేయడానికి సుమారు మూడు నిమిషాలు పడుతుంది. మీరు లెక్క వేస్తే తెల్లవారు జామున 2 గంటల వరకు వోటర్ల లైన్లు ఉన్నాయని అర్థం. కానీ అది జరగలేదు' అని ఆయన చెప్పారు. 'మేము వీడియోగ్రఫీ కోసం అడిగినప్పుడు వారు నిరాకరించడమే కాకుండా మేము వీడియోగ్రఫీ కోసం అడిగే వీలు లేకుండా చట్టాన్ని కూడా మార్చారు' అని రాహుల్ ఆరోపించారు. 'ఇసి రాజీ పడిందనేది సుస్పష్టం. వ్యవస్థతోనే ఏదో లోపం ఉందనేది కూడా సుస్పష్టం. నేను ఇది ఎన్నో సార్లు చెప్పాను' అని రాహుల్ తెలిపారు. నిరుడు నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి శివసేన ఎన్‌సిపి కూటమి మహాయుతి కాంగ్రెస్, ఎన్‌సిపి(ఎస్‌పి), శివసేన (యుబిటి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) కూటమిని చిత్తు చేసింది. రాహుల్ ఆరోపణలకు బిజెపి తీవ్రంగా స్పందించింది. రాహుల్‌ను ఒక 'దేశద్రోహి'గా బిజెపి అభివర్ణించింది. తాను గతంలో కూడా ఈ అంశాన్ని లేవనెత్తానని చెప్పిన రాహుల్ 'అసలు వ్యవస్థలోనే ఏదో లోపం ఉంది' అని ఆరోపించారు. అయితే, నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి చర్యతో ఆయన విమర్శను బిజెపి ముడిపెట్టింది. రాహుల్ విదేశీ గడ్డపై దేశీయ వ్యవస్థలను 'అవమానించడమే' కాకుండా, అవినీతికి కూడా పాల్పడ్డారని పార్టీ ఆరోపించింది. రాహుల్, ఆయన తల్లి 'నిధుల స్వాహా'కు 'జైలుకు వెళతారు' అని బిజెపి సూచించింది. ఇసిపై రాహుల్ వ్యాఖ్యలను బిజెపి ఎంపి, జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా తీవ్రంగా ఆక్షేపిస్తూ, నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి చర్యపై ఆగ్రహాన్ని ఆయన ఇసిపై వెళ్లగక్కుతున్నారని ఆరోపించారు. 'అలా చేయడం వల్ల ఏమీ జరగదు. ఇడి మిమ్మల్ని వదలిపెట్టదు. సంస్థలు వాస్తవాల ఆధారంగా పని చేస్తుంటాయి, నేషనల్ హెరాల్డ్ వ్యవహారం అందరికీ తెలిసినదే. నేరం దృష్ట్యా మీరు, మీ తల్లి అరెస్టయి జైలుకు వెళతారు' అని సంబిత్ పాత్రా ఢిల్లీలో బిజెపి ప్రధాన కార్యాలయంలో విలేకరుల గోష్ఠిలో చెప్పారు. రాహుల్ గాంధీ, ఆయన తల్లి సోనియా గాంధీ ఇద్దరూ ఈ కేసు సందర్భంగా జైలుకు వెళతారు' అని ఆయన స్పష్టం చేశారు.

## ప్రజాసంక్షేమం లక్ష్యంగా నిర్ణయాలు

### ప్రజల జీవితాలు ప్రభావితం చేసేలా చర్యలు

### సివిల్ సర్వీసెస్ డేలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్21:** తమ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు దేశ ప్రజల వెయ్యేళ్ల భవిష్యత్తును ప్రభావితం చేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తాము తసీఉకుంటున్న నిర్ణయాలు దేశాభివృద్ధిని కాంక్షించి తీసుకుంటున్నాయేనని అన్నారు. సమగ్ర అభివృద్ధి అంటే దేశంలోని ఏ గ్రామం, కుటుంబం, ఒక్క పౌరుడు కూడా వెనకబడి ఉండకూడదని అర్థం. ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల వెయ్యేళ్ల భవిష్యత్తుపై సానుకూల ప్రభావం చూపుతాయనడంలో సందేహం లేదన్నారు. టెక్నాలజీ పరుగులు తీస్తున్న ఈ కాలంలో పరిపాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం కాదని వ్యాఖ్యానించారు. రాబోయే అవకాశాలను కూడా అంచనా వేయగలగాలని పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ యువత, రైతులు, మహిళల ఆకాంక్షలు నెరవేర్చుతూ ఉన్నతస్థాయికి ఎదిగేందుకు ఉపయోగపడతాయి. వారి అసాధారణ ఆకాంక్షలు నెరవేర్చ డానికి సాధారణంగా కృషి చేస్తే సరిపోదు. అంతే వేగంతో ప్రభుత్వం పని చేయాల్సి ఉంటుందని ప్రధాని పేర్కొన్నారు. టెక్నాలజీ పరుగులు తీస్తున్న ఈ కాలంలో పరిపాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం కాదు. కొత్త అవకాశాలు సృష్టించడం. పథకాలు ప్రజలపై ఎంత ప్రభావం చూపుతాయనేది కీలకం. దాని ఆధారంగా నాణ్యమైన పాలన కొనసాగించడం సాధ్యమవుతుంది. ఈ పదేళ్లలో భారత్‌లో ఎన్నో మార్పులు జరిగాయి. పాలన పారదర్శకత, ఆవిష్కరణ ఇలా ఎన్నో రంగాల్లో కొత్త మార్క్‌ను నెలకొల్పుతోందని అన్నారు. 2023లో లో జీ20 భారత్ అతిథ్యమిచ్చిన సంగతి తెలిసిందే. నాడు 'జనభాగిదారి' విధానం ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చింది. యావత్ ప్రపంచ దృష్టి మన దేశంపై పడింది. కార్యక్రమాల్లో పాల్గొనడం మాత్రమే కాదు.. పలు కార్యక్రమాలను నడిపించే స్థాయికి మన దేశం చేరింది. అగ్రగామిగా నిలుస్తోంది.

## నేడు తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

### 12 గంటలకు విడుదల చేయనున్న భట్టి



**హైదరాబాద్,ఏప్రిల్21:** తెలంగాణలో ఇంటర్ ఫలితాలను విడుదల చేసేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు– చేశారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంటర్ ఫలితాలు విడుదల చేస్తారని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య వెల్లడించారు. మరో మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొననున్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాలను ఒకేసారి విడుదల చేయబోతున్నారు. కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 10 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.. ఫలితాలను సీజీజీ ప్రాసెస్ చేసింది.. వాళ్ళకి వారం రోజుల టైమ్ కావాలని అడిగారు ఇచ్చాము.. 2 గంటల తర్వాత ఫలితాలు వెబ్ సైట్ లో అందుబాటు–లో ఉంటాయి.. సర్వర్ లో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నాం.. 60 లక్షల జవాబు పత్రాలను కరెక్షన్ చేయడం జరిగింది.. పేపర్ కరెక్షన్ ప్రక్రియలో 18 వేల 500 మంది టీచర్లు పాల్గొన్నారు.. పారదర్శకత కోసం అన్ని సెంటర్ లలో సీసీ కెమెరాలు పెట్టాము.. ఆన్సర్ స్క్రిప్టులను రాండమ్ గా చెక్ చేసాము.. పరీక్ష ఫలితాల్లో ఎలాంటి పొరపాట్లు– రాకుండా లేకుండా అన్ని చర్యలు తీసుకున్నాం..విద్యార్థులకు అనుమానాలు ఉంటే రీ వెరిఫికేషన్ చేయించుకోవచ్చు అని తెలిపారు. ఇంటర్ ఫలితాలు నేరుగా ఇంటర్మీడియట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ షశి.–గగ.గు. లేదా సు.షషె.–గగ.గు. లో అందుబాటులో ఉండనున్నాయి. ఎన్టీవీ విద్యార్థుల కోసం ఇంటర్ ఫలితాలను అందిస్తోంది.. కింద చూయించిన లింక్‌ను క్లిక్ చేసి.. మీ హాల్‌టికెట్ నంబర్ –టైప్ చేస్తే చాలు.. ఇట్టే ఇంటర్ ఫస్టియర్‌తో పాటు–.. ఇంటర్ సెకండియర్ ఫలితాలను చూసుకోవచ్చని అన్నారు.

## పోప్ ఫ్రాన్సిస్ కన్నూమూత

- ఇటీవలే ఆస్పత్రి నుంచి విడుదల
- సంతాపం తెలిపిన ప్రపంనేతలు - ప్రధాని మోడీ, తెలుగు రాష్ట్రాల సిఎంల సంతాపం

**న్యూఢిల్లీ,ఏప్రిల్21:** వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస్ సోమవారం ఉదయం మృతి చెందారు.కేథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) ఇటలీ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7.35కు కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సమస్యలతో తీవ్రంగా బాధపడ్డారు. ఫిబ్రవరి 14 నుంచి ఆయన 38 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం గత నెల డిశ్చార్జి అయ్యారు. ఆయన మృతి విషయాన్ని వాటికన్ వర్గాలు ధ్రువీకరించాయి. 2013లో పోప్ బెనిడెక్ట్ తర్వాత ఫ్రాన్సిస్ ఈ బాధ్యతలు చేపట్టారు. ఫ్రాన్సిస్ 1938లో అర్జెంటీనాలో జన్మించారు. దక్షిణ అమెరికా నుంచి ఈ పదవిని అందుకొన్న తొలి వ్యక్తి ఆయనే. తరచూ సామాజిక అంశాలపై కూడా పోపం వ్యాఖ్యలు చేస్తుంటారు. 2016లో రోమ్ బయట ఇతర మతానికి చెందిన శరణార్థుల పాదాలు కడిగారు. దీనిని ఆయన వినయం, సేవాతత్పరతకు చిహ్నంగా భావిస్తారు. పోప్ ఫ్రాన్సిస్ తన మరణానికి కొన్ని గంటల ముందు కూడా ఈస్టర్ పర్వదినాన భక్తులకు సందేశం ఇచ్చారు. వాటికన్ నగరంలోని పీటర్స్ స్క్వేర్‌లో దాదాపు 35,000 మందిని ఉద్దేశించి ఆయన ప్రపంచం కోసం సందేశం ఇచ్చారు.

# వక్ఫ్ సవరణ చట్టం,ముస్లింలపై కుట్ర మౌలానా ఖుస్రో పాషా హజ్ కమిటీ చైర్మన్

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 21**
వరంగల్ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిన వక్ఫ్ సవరణ బిల్లును చేసి ముస్లింల ఆస్తులను లాక్కోవాలని ఈ మతోన్మాద ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ప్రభుత్వ తీరుపై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ముస్లింలనే కాకుండా దేశంలోని సిక్కులు, ఇతర వర్గాలను కూడా లక్ష్యంగా చేసుకునేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోంది, దీనికి వ్యతిరేకంగా దర్గా ఖాజీపేటలోని ఖుస్రో పాషా సయ్యద్ గులాం అఫ్జల్ బయాబానీ అధ్యక్షతన దర్గా షరీఫ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. నేడు ముస్లింల ఆస్తులను లాక్కునే ప్రయత్నం జరుగుతోందని, ఇందుకోసం పార్లమెంటులో బిల్లు పెట్టి ముస్లిం సమాజం మనోభావాలను దెబ్బతీశారని విమర్శించారు. ఈ రోజుల్లో చర్చిలు, గురుద్వారాల ఆస్తులను కొల్లగొట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వారి అపవిత్ర చర్యలకు వ్యతిరేకంగా మైనారిటీ వర్గాలన్నీ సమాయత్తమవుతున్నాయి. నేడు మన దేశం ప్రజాస్వామ్య వ్యవస్థ కింద నడుస్తోంది కాని మతతత్వ శక్తి కింద పని చేస్తోంది. మన దేశం అరాచకాల చేతిలో కీలుబొమ్మగా మారిందని, ప్రభుత్వ ఈ పిరికిపందానికి ముఖాముఖి సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. ముస్లింలపై కష్టాల కొండలు కురుస్తున్నాయి. రేపు మరో మైనారిటీ దేశం ఈ సమస్యను ఎదుర్కోవచ్చు. ఒకరికొకరు భుజం భుజం కలిపి నిలబడి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే వేదికను రూపొందించుకోవాలి. ఈ సందర్భంగా అధ్యక్షుడు జల్సా ఖుస్రో పాషా మాట్లాడుతూ శ్మశానవాటికలు, దుర్గ, మసీదులు వక్ఫ్ పరిధిలోకి వస్తుందన్నారు. ఈ చట్టం కింద 1964, 1954, 2013 చట్టాలు ఉన్నప్పటికీ



2025లో ప్రస్తుత ప్రభుత్వాన్ని మరింతగా ఏర్పాటు చేసి అణచివేతకు గురవుతున్నాం. మ్యుటేషన్ చట్టం ప్రకారం ఎవరైనా పదేళ్లకు పైగా ఆస్తిని కలిగి ఉంటే, ఆ ఆస్తి అతనిది అవుతుంది. ప్రభుత్వం చెప్పేది ఇదే, న్యాయం ఎక్కడుంది? ఈ భూములు వక్ఫ్ బోర్డుకు అధీనంలో ఉంటాయని, వీటి నిర్వహణ బాధ్యత బోర్డుదేనని, ఈ పనులన్నింటినీ ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకోవాలన్నారు. ముస్లింలను తరిమికొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి అని తెలిపారు ఈ కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముస్లిం మత పెద్దలు, ముస్లిం నాయకులు, స్కాలర్స్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ మీడియేటర్స్ ముఖ్యంగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

## తెలంగాణ రాష్ట్ర న్యాయసవాధికార సంస్థ సభ్య కార్యదర్శి సి.హెచ్.పంచాక్షరి

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 21**
ఉమ్మడి వరంగల్ జిల్లాలకు సంబంధించి ఆయా జిల్లాల న్యాయ సేవా సంస్థలు గుర్తించిన కమ్యూనిటీ మీడియేటర్ల మూడు రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా చివరి రోజున తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి న్యాయమూర్తి ప్రసంగిస్తూ సమాజంలోని వ్యక్తులు మరియు సమూహాల మధ్య వైరుధ్యాలు, సంఘర్షణలను పరిష్కరించుకోవడంలో శిక్షణ పొందిన మధ్యవర్తులు, ఇరుపక్షాల మధ్య వివాదాలలో పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారానికై నిష్పక్షపాతంగా తమ వంతు సహాయం చేయాలి అని తెలిపారు. సంఘర్షణ ఆరంభ దశలోనే పరిష్కరించబడినట్లయితే డబ్బు మరియు విలువైన సమయాన్ని కాపాడుకోవచ్చు అని తెలిపారు. కమ్యూనిటీ స్థాయిలో వాదనలు, వివాదాల పరిష్కారంలో మధ్యస్థతా తత్వాన్ని ఎలా వినియోగించుకోవాలో శిక్షణ ద్వారా క్లుప్తంగా తెలియజేయడం జరిగింది. వివాదాలను పరిష్కరించడంలో ఏదైనా సహాయం అవసరమైతే వారు నేరుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థలను గాని, మండల న్యాయ సేవాధికార కమిటీని గాని సంప్రదించి సలహాలు, సూచనలు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కమ్యూనిటీ మీడియేటర్లకు



"ప్రశంసా పత్రాలను" అందజేయడం జరిగింది. సమాజంలో శాంతి, న్యాయం, సామరస్యం కోసం ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు మరింత అవసరమని కమ్యూనిటీ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి.నిర్మలా గీతాంబ, సి.హెచ్.రమేష్ బాబు, వరంగల్, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు యం.సాయి కుమార్, క్షమా దేశ్ పాండే, రిసోర్స్ పర్సన్స్ బాలకృష్ణ మరియు సీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం గత నెల రోజులుగా సభ ఏర్పాట్లు



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 21**
ప్రభుత్వ మాజీ చీఫ్ విప్,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ 25 ఏండ్ల పార్టీ బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం గత నెల రోజులుగా సభ ఏర్పాట్లు చూస్తున్నాం స్థానిక మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ బాబు నేతృత్వంలో అన్ని ఏర్పాట్లు ,ఉమ్మడి జిల్లా నాయకులు సమిష్టిగా పని చేస్తున్నాం నా భూతో నా భవిష్యత్ అనే విధంగా సభ నిర్వహించబోతున్నాం 1200 ఎకరాలతో పాటు మరో 300 ఎకరాలు రైతులు స్వచ్ఛందంగా ఇచ్చేందుకు వస్తున్నారుదసభకు వచ్చే ప్రజలకు అన్ని వసతులు, ఏర్పాట్లు చేస్తున్నాం, తాగు నీరు, మజ్జిగ ప్యాకెట్లను అందిస్తాం ట్రాఫిక్, సభ నిర్వహణకు వాలంటీర్లను ఏర్పాటు చేస్తున్నాం. వారికి శిక్షణ ఇస్తున్నాం.వైద్య సేవలను సైతం ఏర్పాటు చేస్తున్నాం.సభకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు రెండు, మూడు రోజుల్లో పూర్తి చేస్తాం మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలతో పాటు దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు కేసీఆర్ స్పీచ్ కోసం అంతా ఎదురు చూస్తున్నారు ఈది పార్టీ సభ కాదు ప్రభుత్వంపై తిరుగుబాటు సభ అని ప్రజలే అంటున్నారు ప్రభుత్వంపై ప్రజల్లో కోపం ,కసితో ఉన్నారు సభలను నిర్వహించడంలో కేసీఆర్ గారిది ఒక చరిత్ర తెలంగాణ కోసం కేసీఆర్ చేసినన్ని రాజీనామాలు ఏ నాయకుడు చేయలేదు కొత్త ప్రభుత్వానికి సంవత్సర కాలం సమయం ఇచ్చారు కాంగ్రెస్ ప్రజలకు ఏం చేయడం లేదు తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి తెలంగాణను ఆగం చేస్తే కేసీఆర్ ఊరుకోరు తెలంగాణకు అన్యాయం జరిగినా, దిగజార్చిన కేసీఆర్ గారు ఊరుకోరు వరంగల్ అంటే కేసీఆర్‌కు ప్రత్యేక అభిమానం జనం గుండెల్లో కేసీఆర్ ఉంటారు కాంగ్రెస్ కార్యకర్తలే అసంతృప్తితో ఉన్నారు తెలంగాణ నానాటికీ దిగజారిపోతోంది దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత కేసీఅర్ కి దక్కుతుంది ఉద్యోగుల పైసలు వారికి ఇవ్వడం లేదు అన్ని వర్గాలను కాంగ్రెస్ విస్మరించింది కాళేశ్వరంపై అబద్ధాలు చెప్పారు, శ్రీశైలం నీటిని ఏపీకి తరలించుకుపోతున్నారు అని తెలిపారు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు

## జిల్లాలోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో సరిపోను గన్ని బ్యాగులు,

# టార్పాలిన్ కవర్లు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 21**
జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన అంశాలపై అధికారులతో సమీక్ష హనుమకొండ జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సరిపోను గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు నిర్వహణ, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాల్సిన వసతులు, తదితర అంశాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన వివిధ అంశాలను సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సరిపోను గన్ని బ్యాగులు నిల్వ ఉండాలన్నారు. అకాల వర్షం పడే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల లో తగినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ప్యాడీ క్లీనర్ తో పాటు తేమశాతాన్ని కొలిచే మాశ్చరైజర్ మిషన్



ఉండాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను తరలించే మిల్లులకు ట్యాగింగ్ చేయాలన్నారు.రైతులు సకాలంలో వరి కోతలు పూర్తి చేసుకునే విధంగా వ్యవసాయ అధికారులు తెలియజేయాలన్నారు.రైతులు వరికోతల సమయంలో హార్వె స్టింగ్ యంత్రాల ద్వారా ధాన్యాన్ని శుభ్రం అయ్యేవిధంగా చూసుకునేలా, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ముందే ఈ ప్రక్రియ పూర్తి కావాలన్నారు.ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు.ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము



**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 21**
దంతాలపల్లి మండల పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్ ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన ముత్యం బిక్షం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలియగానే వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితోపాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల అభినవరెడ్డి పానుగోత్ రామ్లాల్ కాలం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలో అందించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 21**
ప్రభుత్వ పాఠశాలల్లో, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు జూన్ మొదటి వారంలోగా నాణ్యమైన యూనిఫాంలో అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి,డి ఆర్ ఓ విజయలక్ష్మి లతో కలిసి డి ఆర్ డి ఓ కౌసల్యా దేవి డిఇఓ జ్ఞానేశ్వర్,జిల్లా సంక్షేమ శాఖల అధికారులు ఎంఈఓ లు, ఏపీఎంలు,జిల్లా సమాఖ్య, మెప్మా సభ్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అనేక చర్యలు చేపడుతున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో తాగునీరు, విద్యుత్, కిచెన్, భోజనశాల, ప్రహరీ తదితర మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య ఇస్తోందన్నారు.యూనిఫాంలో తయారీ ప్రక్రియ వేగవంతం చేసి మే 20 తేదీలోగా సిద్ధం చేసేలా సమన్వయంతో పని చేయాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్ ఎం రేణుక, ఏవో రామచంద్రరావు ఎడిఎంసీ వహీదా, టీఎంసీ రమేష్ , సి ఓ లు ఆర్ పి లు,స్టచింగ్ ఎస్ హెచ్ జి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనిలో కేంద్ర బడ్జెట్ లో నిధులు పెంచాలి

**పెండింగ్ లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ ల వేతనాలు వెంటనే చెల్లించాలి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న**




**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 21**
దంతాలపల్లి మండలం దాట్ల గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు మెరుగుపరిచి ఉపాధి కూలీలను ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దాట్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి, సంఘ సభ్యత్వం చేర్పించి, అనంతరం రాజన్న మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకుందాం జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధికి నిధులు పెంచకుండా రెండున్నర లక్షలు ఉపాధి అవసరం ఉండగా బడ్జెట్లో 86000 కేటాయించి ఉపాధిని నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతుందని రాజయ్య అన్నారు పని ప్రదేశాలలో కూలీలకు నీడకు చెంటు కూలీలకు నీడకు టెంటు త్రాగడానికి మంచినీరు మెడికల్ కిట్టు చిన్నపిల్లల సంరక్షణకు ఆయాను ఉంచటం వంటి సౌకర్యాలు కల్పించాలి ఇలాంటి సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వై పల్యం చెందాయని వారన్నారు ప్రభుత్వం పని చూపకపోతే చటపకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలి పనిచేసిన కూలీలకు వారం వారం డబ్బులు చెల్లించాలి మెట్ల వ్యవస్థను పునరుద్ధించాలి కేరళ వాపక్ష ప్రభుత్వం మోడలుగా పట్టణ ప్రాంత ప్రజలకు ఉపాధి పని వర్తింపజేయాలని పని దినాలు 150 రోజులకు పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు పెంచి నెలవారీగా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోసంఘం మండల కార్యదర్శి రమేశ్వరం,వెంకటరమనర్సయ్య, వీరన్న, భూతం సుశీల, గోపమ్మ, లచ్చమ్మ, రజిని, పాస్టం స్వరూప, కొమ్ము రజిత, పద్మ, నాగలక్ష్మి, తిరుపతి, సురేష్, నగేష్, కట్ల సాయి, తదితరులు పాల్గొన్నారు.

# భూముల సమస్యల పరిష్కారం కోసమే భూభారతి

## భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 21**
రాయపర్తి మండలంలోని,రైతు వేదికలో రైతాంగానికి భద్రత, భరోసానూ కల్పించడమే లక్ష్యంగా రూపొందించిన భూ-భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సులో అధికారులతో కలిసి పాల్గొని,రైతులకు కొత్త చట్టం ఏ విధంగా భరోసా కల్పిస్తుందో స్వయంగా వివరించిన శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద భూభారతి చట్టం పై అవగాహన రైతులకు భూభారతి చట్టం విధివిధానాల పై ప్రొజెక్టర్ ద్వారా రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ భూ సమస్యకు పాడే ఉద్దేశంతో ధరణి స్థానంలో కొత్తగా భూభారతి పోతాను తీసుకొచ్చినట్లు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు,కొత్త చట్టం రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తుందని రైతులకు ఈ చట్టం భరోసా భద్రత కల్పిస్తుందని అన్నారు,భూముల సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి చట్టం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, భూభారతి చట్టం పై అవగాహన రైతులకు భూభారతి చట్టం విధివిధానాల పై ప్రొజెక్టర్ ద్వారా రైతులకు వివరించారు,అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో విధాలుగా ఆలోచించి ధరణిలోని సమస్యలను తొలగించి భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని, దీని వలన ప్రతి ఒక్కరి భూ సమస్యలకు పరిష్కారం





కలుగుతుందని అన్నారు. ధరణిలో సమస్యలను, దాని వల్ల నష్టపోయిన వారికి మేలు చేయాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ఎంతో కృషి చేసి ఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. అనంతగిరి మండల రైతులు ఈ భూభారతి చట్టం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్లాక్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు, మండల నాయకులు,అధికారులు,రైతులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో మహిళ రైతు ప్రేమలమ్మ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది

### స్పందించిన పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి

### బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందించిన ఝాన్సీ రెడ్డి





**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 21**
ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఎమ్మెల్యే ద్వారా ఎక్స్గ్రేషియా ఇప్పిస్తానని బాధిత కుటుంబానికి హామీ ఈరోజు తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన అనుమాండ్ల ప్రేమలమ్మ వరి ధాన్యం కొనుగోలు సెంటర్లో వారు పండించిన వడ్లు ఎండపోసి, పనిచేస్తూ ఉండగా ఎండ దెబ్బ తాకి తాను అక్కడికక్కడే కుప్పకూలిపోయి మరణించడం జరిగింది.

ఈ విషయం తెలిసిన వెంటనే పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి గారు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ పరిస్థితి తెలుసుకొని తీవ్ర దుఃఖంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది. అదేవిధంగా తక్షణ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం జరిగింది. దీంతోపాటు వెంటనే సంబంధిత రెవెన్యూ మరియు పోలీస్ అధికారులతో మాట్లాడడంతో పాటు మహబూబాద్ డిఎంహెచ్ఓ గారితో కూడా మాట్లాడి పోస్టుమార్టం వెంటనే చేపించి పంపించవలసిందిగా ఆజ్ఞాపించారు. అనంతరం మీడియా ముందు మాట్లాడుతూ అకస్మాత్తుగా చనిపోయిన వ్యక్తి పట్ల సంఘీభావం తెలుపుతూ తప్పకుండా ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఎమ్మెల్యే ద్వారా సంబంధిత మంత్రుల ద్వారా చర్చించి వారి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఎక్స్గ్రేషియా వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇన్చార్జి తో పాటు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ తొర్రూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ రామచంద్రయ్య ,చర్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు నాగిరెడ్డి , కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కందాడి అశోక్ రెడ్డి సీనియర్ నాయకులు హనుమాన్ల దేవేందర్ రెడ్డి గంజి ప్రసాద్ రెడ్డి తోపాటు వివిధ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జోరుగా రజోత్సవ సభ ఏర్పాట్లు



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 21**
వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరుగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ నేపథ్యంలో, సభ ఏర్పాట్లు స్థలాన్ని పరిశీలించిన మాజీ స్పీకర్ మధుసూదన చారి మాట్లాడుతూ కెసిఆర్ గారి పాలన తర్వాత దీనికి అదనంగా బెనిఫిట్స్ వస్తాయని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి నమ్మి అవకాశం ఇస్తే దానికి ఆసరాగా తీసుకొని కాంగ్రెస్ తెలంగాణకి ప్రజలకి ద్రోహం చేయడం కాంగ్రెస్ అంటే తెలంగాణ ప్రజలకు భిన్నంగా వ్యవహరించడం గతంలో జరిగిన చరిత్రా మళ్లీ 16,17 నెలలుగా మళ్లీ పురాణరుద్ధం అవుతుంది అని తెలిపారు ఏ ఒక్క వర్గానికి ఏ ఒక్క రంగానికి వీళ్లు న్యాయం చేసింది ఏమీ లేదు. ఎల్కతుర్తి హుస్నాబాద్ నుండి సిద్దిపేట పోయే క్రమంలో ఏప్రిల్ మే నెలలో ఇదివరకు ప్రతి ఒక్క చెరువు వాగు వంక నీళ్లతో తులకిస లాడినటువంటి రోజులు చూసిన ఏకడ చూసిన జలకళ కనపడేది ఇప్పుడు కాంగ్రెస్ అసమర్థ పాలనలో దీనికి భిన్నంగా తెలంగాణ ప్రజలకు మళ్లీ పాత రోజులు వచ్చాయని పేర్కొన్నారు.అన్ని పంటలు ఎండిపోయి ఉన్నాయి.ప్రపంచం మెచ్చుకున్నటు వంటి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి తెలంగాణలో సాగులో అద్భుతం మైనటువంటి తెలంగాణలో దేశంలోనే అన్నం పెట్టేటటువంటి తెలంగాణ రాష్ట్రాన్ని అన్నపూర్ణ రాష్ట్రంగా తీర్చిదిద్ది ఏర్పాటు చేసిన కేసీఆర్.ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో ఇదే దుర్మార్గం రాబోయే రోజులలో కొనసాగితే ఈ విధంగా చేస్తే వచ్చే రోజులలో కరువు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ రజోత్సవ సభ ఏర్పాట్లు చేయడం లో కాంగ్రెస్ చేసిన అసమర్థ పనులను పరజలకు తెలియజేయడానికి కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని ఈ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని.అందులో భాగంగా సభ విజయవంతంలో ఇంటి నుండి ఒకరు రావాలని తెలిపారు తెలంగాణ ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని ఈ సభను విజయవంతం చేయాలని కోరారు కెసిఆర్ తెచ్చిన తెలంగాణ మళ్ళీ రాబోయే రోజులలో బిఆర్ఎస్ ప్రభుత్వం కచ్చితంగా వస్తుందని ప్రజలు తగిన బుద్ధి చెపుతారు అని మళ్ళీ కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారు అని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్, మొహమ్మద్ నయీమ్,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 21**
హనుమకొండ: హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని జయగిరి, అనంతసాగర్, ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సుమారుగా ఎంత ధాన్యం వస్తుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద చేసిన ఏర్పాట్లను నిర్వాహకులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల సందర్శన హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ లోని మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల



పాఠశాల, కళాశాల ను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సందర్శించారు. ఈ పాఠశాలలో ఎంజేపి బ్యాక్లాగ్ సెట్ ఎంట్రన్స్ టెస్ట్ సెంటర్ ఏర్పాటు చేయగా పరీక్షా కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును అదనపు కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు నిల్వచేసిన వంటగది, స్టోర్ రూమును అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, ఆహార పదార్థాలను అందించాలని సూచించారు. కూరగాయలు, ఇతర పదార్థాలు నాణ్యతగా ఉండాలన్నారు. భోజన శాల వంటగది పరిశుభ్రంగా ఉండాలని సూచించారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలి



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 21**
డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో పర్యటించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరితంగా పూర్తి చేయుటకు అధికారులకు పలు సూచనలు చేశారు.బేస్మెంట్, రూఫ్ లెవెల్ లెవల్ లలో ఉన్న నిర్మాణం పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు నిర్మాణం పూర్తయిన పనులకు బిల్లులు చెల్లింపు చేయడం జరిగిందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్న నేపథ్యంలో పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం రాయపర్తి మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.కలెక్టర్ వెంట జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతి, టీజి ఈడబ్ల్యూఐడిసి డీఈ రామిశెట్టి రవీందర్, ఏఈ కామిశెట్టి మురళీకృష్ణ, తహసిల్దార్శ్రీనివాస్, ఎంపీడీవో గుగులోతు కిషన్ తదితరులు ఉన్నారు.

### కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన జరుగుతున్నది జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 21**
సోమవారం రాయపర్తి మండలంలోని కొండూరు జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలలో మ్యాథమెటిక్స్ ల్యాబ్ ను, ఎంపీపీఎస్ కొండూరు పాఠశాలలో ల్యాబ్ ను కలెక్టర్ ప్రారంభించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రభుత్వ విద్యా రంగం సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు పాఠ్యాంశాలను బట్టిపట్టి నూరు శాతం మార్కులు సాధిస్తే తెలివైన వారు కాదన్నారు. అన్ని రంగాలపై అవగాహన కలిగి ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థులకు వ్యవసాయ రంగంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో వరంగల్ జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలో అనుభవం, అంకితభావం, సుశిక్షితులైన ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నట్లు చెప్పారు. అంతేగాక సర్కార్ బడుల్లో చదువుకుంటున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం ఉచితంగా అందజేస్తున్నట్లు వివరించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డీఈఓ జ్ఞానేశ్వర్, ఎం ఈ ఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొనతం పద్మలత, తాసిల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, ఎంపీడీవో గుగులోతు కిషన్ నాయక్, ఎంపీఓ కూచన ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో 120 దరఖాస్తులు




తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 21
వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీఓ లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి లు ప్రజల నుండి వివిధ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణి లో శాఖల వారీగా 120 దరఖాస్తులు స్వీకరించగా అందులో రెవెన్యూ సమస్యలపై 45 దరఖాస్తులు రాగా, మిగతా శాఖలకు ఆసంబంధించిన 75 దరకాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్లీనరీకి తరలిన ఉద్యమకారులు

**ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి**

**ఉద్యమకారుల మండల అధ్యక్షుడు మిడతపల్లి వెంకన్న**




**తొలి సమయం దంతాలపల్లిఏప్రిల్ 21**
తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల దంతాలపల్లి మండల అధ్యక్షుడు మిడతపల్లి వెంకన్న అన్నారు.సోమవారం మండల ఉద్యమకారులు ప్లీనరీకి తరలి వెళ్లారు .ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, 250 చదరపు గజాల ఇంటి స్థలం, రు.25000 పెన్షన్, కమిటీని ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఉద్యమకారుల మండల ఉపాధ్యక్షుడు మార్త శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కారుపోతుల రాములు గౌడ్,చిర్ర లింగయ్య, చిల్ల లక్ష్మణ్,కాగితోజు వెంకటేశ్వర్లు,ఎలగం శ్రీకాంత్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా కర్నాటి కవిత




**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 21**
కొత్తగూడెం లీగల్: తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు కర్నాటి కవితను కొత్తగూడెం మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి (ఫస్ట్ అడిషనల్ అసిస్టెంట్ సెషన్ జడ్జి)గా నియమితులయ్యారు. ఈ మేరకు నాంపల్లి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నుండి బదిలీపై సోమవారం కొత్తగూడెం కోర్టు కు వచ్చిన ఆమె..బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**సుందరగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**చిగురుమామిడి, ఏప్రిల్ 21**
చిగురుమామిడి మండలం సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,మంజుల దంపతులకు 25వ( సిల్వర్ జూబ్లీ )వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో క్షేమంగా ఉండాలని. మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని వారి పేరుమీద, ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు.ఈకార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లా అధికార ప్రతినిధి చిట్టి మల్ల రవీందర్ ఐ రెడ్డి సత్యనారాయణరెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షాబుద్దీన్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్, వెనుకాల శ్రీనివాస్ రెడ్డి,కానవేని శివ,కుత్బుద్దీన్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షాబుద్దీన్, మాజీ సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అందే సురేష్,పచ్చిమట్ల జగన్,మార్కెట్ కమిటీ దేవస్థానం డైరెక్టర్లు ఓరుగంటి భారతీదేవి, గందె రాజయ్య, కక్కర్ల రవీందర్, జీల సంపత్ ,కక్కర్ల వెంకటేశ్వర్లు,శ్రీ మూర్తి రాజు, యువజన కాంగ్రెస్ నాయకులు ఎనగందుల శివ, జీల శ్రీకాంత్, కొమ్ము సందీప్, ఆవుల శ్రీనివాస్, శ్రీ మూర్తి శ్రీనివాస్, వంతడుపుల బిక్షపతి, లక్ష్మణ్ తదీతరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి ఆలయానికి రేకుల షెడ్డు నిర్మాణానికి విశ్వబ్రాహ్మణుల ఔదార్యం

**చిగురు మామిడి, ఏప్రిల్ 21**
చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో గల పోచమ్మ ఆలయము ఆవరణలో భక్తుల సౌకర్యార్థం నీడను కల్పించాలనే ఉద్దేశంతో విశ్వబ్రాహ్మణ సంఘం సుందరగిరి వారి ఆధ్వర్యంలో రేకుల షెడ్డు నిర్మాణం చేయడానికి సంకల్పించారు. ఇందులో భాగంగా గ్రామ పోచమ్మ తల్లి దేవాలయం ముందు వర్షానికి ఎండకు బోనాలు, మొక్కులు చెల్లించే భక్తులకు ఇబ్బంది కలగకుండా దాదాపు 26 వేల రూపాయల విలువ గల రేకుల షెడ్డు నిర్మాణం చేసినట్లు స్వేచ్ఛన్యూస్ కు తెలిపారు. వారు మాట్లాడుతూ గ్రామ పోచమ్మ తల్లి దేవాలయానికి సంఘం ఆధ్వర్యంలో షెడ్డు వేయడం చాలా సంతోషంగా ఉందని ఆ తల్లికి చేసింది మేము చాలా చిన్నది ఇంకా చేయాల్సింది ఉన్నది మా గ్రామ దేవత ఆ తల్లి కృపఅందరి మీదఉండాలి. సుందరగిరి సుఖసంతోషాలతో తులతూగాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుందరగిరి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రాంపల్లి వెంకటాచారి,మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజకుమార్,గ్రామ కమిటీ సభ్యులు రామోజీ చంద్రమౌళి, కందుకూరి సత్యనారాయణ తో పాటు గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమా!

**నకిలీమందులు అమ్మే మెడికల్ ఏజెన్సీ ,మెడికల్ షాప్ యజమానులపై చర్యలు తీసుకోవాలి**

**రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కూతాడి శివరాజ్ డిమాండ్**



**కరీంనగర్, ఏప్రిల్ 21**
జిల్లాలో మెడికల్ మాఫియా రాజ్యమేలుతుంది సుమారు 1000 కి పైగా ఉన్న హెూల్ సేల్,రిటైల్ మెడికల్ దుకాణాల్లో కొన్ని మెడికల్ షాపులు అక్రమ దందా జోరుగా కొనసాగిస్తున్నారు. తెలంగాణలో నే అత్యధికంగా డ్రగ్స్ దందా నడిచే కరీంనగర్లో నిషేధిత మందులు ప్రభుత్వ మందులు జనరిక్ మందులు అనే తేడా లేకుండా రిటైల్ షాపుల్లో అమ్మకాలు కొనసాగిస్తున్నారు. మెడికల్ ఏజెన్సీలు, మెడికల్ షాపులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) రాష్ట్ర అధ్యక్షుడు కూతడి శివరాజు అన్నారు. జిల్లా వ్యాప్తంగా కొన్ని మెడికల్ ఏజెన్సీ మెడికల్ షాప్ యజమానులు మెడికల్ మనీ మాఫియా ప్రజల నుండి డబ్బులు గుంజుతున్నారు. నకిలీ మందులు అన్ని ప్రజల ప్రాణాలను తీస్తున్నారు. భారీగా నకిలీ మందులు అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటాలు ఆడుతున్నారు. రోగులు నకిలీ మందులు వాడి ప్రాణాలను కోల్పోతున్నారు. కొన్ని మెడికల్ షాప్ ఏజెన్సీలు ఎన్ని వేల మందులు కొన్న బిల్లు మాత్రం ఇవ్వడం లేదు. ఎవరైనా అడిగితే తెల్ల కాగితం పై రాసి ఇస్తున్నారు. ఎందుకు ఇలా రాసిస్తున్నారని అడిగితే ఇంతే అని కొందరు జనరిక్ మందులు అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ జనరిక్ మందులను బహిరంగంగా ప్రైవేటు మెడికల్ షాపుల్లో బ్రాండెడ్ గా అమ్మకాలు చేయడం వాటి దందా జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా కొనసాగిస్తున్నారు. జిల్లా డ్రగ్ కంట్రోల్ అధికారులు సైతం చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో మెడికల్ మందుల దుకాణాల యజమానులు ఇష్టారాజ్యంగా కొనసాగుతుంది ఈ దందా! అని రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా జిల్లా డ్రగ్ అధికారులు చర్యలు చేపట్టకపోతే ప్రజలు ప్రాణాలు ఆర్థికపరంగా ఆరోగ్యపరంగా దోపిడీకి గురయ్యే అవకాశం ఉంది. ఇకనైనా అధికారులు చర్యలు తీసుకొని మెడికల్ మాఫియాను అరికట్టాలని డిమాండ్ చేశారు. నకిలీ మందులు అమ్మే వారిని కఠినంగా శిక్షించాలి. లేకపోతే రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రజల పక్షాన న్యాయపోరాటం చేస్తానని అన్నారు.

# జార్ఖండ్‌లో ఎన్కౌంటర్

**ఎనిమిది మంది మావోయిస్టులు మృతి**

**మృతి చెందిన మావోయిస్టులలో కోటిరూపాయల రివార్డ్ ఉన్న వివేక్ ?**



**చర్ల, ఏప్రిల్ 21**
జార్ఖండ్ బొకారో జిల్లాలోని లాల్పానియాలోని లుగు కొండ ప్రాంతంలో భద్రతా దళాలు పోలీసులతో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కమాండర్ ప్రయాగ్ మాంఝీతో సహా ఎనిమిది మంది నక్సలైట్లు హతమయ్యారు. వీరికి రూ . కోటి రివార్డు ప్రకటించారు. సోమవారం ఉదయం 5:30 గంటలకు ప్రారంభమైన ఈ ఎదురుకాల్పులు ఉదయం 10 గంటల వరకు కొనసాగింది. రెండు వైపుల నుండి అడపాదడపా కాల్పులు కొనసాగాయి . ఎన్‌కౌంటర్‌లో మరణించిన నక్సలైట్లలో ఒకరిని సీపీఐ (మావోయిస్ట్) సంస్థ కేంద్ర కమిటీ సభ్యుడు ప్రయాగ్ మాంఝీగా గుర్తించారు. రాష్ట్ర ప్రభుత్వం అతనిపై కోటి రూపాయల రివార్డును ప్రకటించింది. అతను నక్సలైట్ సంస్థలో వివేక్ దా అలియాస్ ఫుచ్నా అలియాస్ నాగు మాంఝీ అలియాస్ కరణ్ దా అని పిలిచేవారు. గత కొన్ని నెలలుగా, అతను పరస్నాథ్ కొండ మరియు గిరిదిహ్ పరిసర ప్రాంతాలలో చురుగ్గా ఉన్నాడు. జార?ండ్‌తో పాటు, బీహార్, ఛత్తీస్‌గఢ్ నుండి ఒడిశా వరకు 100 కి పైగా నక్సలైట్ సంఘటనలలో అతని పేరు కనిపించింది. ఒక్క గిరిదిహ్ జిల్లాలోనే 50 కి పైగా సంఘటనలలో అతని %ూఞ్‌తీు% ఉన్నది . అతను మొదట ధన్‌బాద్ జిల్లాలోని తుండికి చెందిన దల్బుధా లో నివసించేవాడు.సోమవారం ఉదయం సి ఆర్ పీ ఎఫ్ తొలుత విడుదల చేసిన ఒక ప్రకటనలో, నలుగురు నక్సలైట్లు హతమైనట్లు నివేదించబడింది. ఈ సంఖ్య ఎనిమిదికి చేరుకుంది. "జార?ండ్‌లోని బొకారో జిల్లాలోని లాల్పానియా ప్రాంతంలోని లుగు కొండలలో ఈ ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్, రాష్ట్ర పోలీసులతో కలిసి సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో ఎనిమిదిమంది నక్సలైట్లను హతమార్చింది. భద్రతా దళాలు ఒక ఎస్ ఎల్ ఆర్ , ఒక ఐ యెన్ ఎస్ ఏ ఎస్ రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నాయి. అడపాదడపా కాల్పులు జరుగుతున్నాయి . లాల్పానీ పోలీస్ స్టేషన్ పరిధిలోని లుగు పర్వతం దాని పర్వత పాదాల అటవీ ప్రాంతంలో సి ఆర్ పీ ఎఫ్ పోలీసు బలగాల సంయుక్త బృందం సెర్చ్ ఆపరేషన్‌కు వెళ్లింది . ఇంతలో, అడవిలో దాక్కున్న నక్సలైట్లు పోలీసులు భద్రతా దళాలపై కాల్పులు ప్రారంభించారు. సైనికులు కూడా బాధ్యత తీసుకుని కాల్పులు జరిపారు. ఈ సెర్చ్ ఆపరేషన్‌లో '209 కమాండో బెటాలియన్ ఫర్ రిసొల్యూట్ యాక్షన్' (కోబ్రా) జార?ండ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు . ఈ ఏడాది ఇప్పటివరకు జార?ండ్‌లో పోలీసులు, భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్లలో 13 మంది నక్సలైట్లు హతమయ్యారు. ఈ సంవత్సరం నాటికి జార?ండ్‌ను పూర్తిగా నక్సల్స్ రహితంగా మార్చాలని పోలీసులు మరియు భద్రతా దళాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. జార?ండ్ పోలీసులు విడుదల చేసిన డేటా ప్రకారం, 2024 సంవత్సరంలో, పోలీసులు 244 మంది నక్సలైట్లను అరెస్టు చేయగా, పోలీసులు భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తొమ్మిది మంది నక్సలైట్లు హతమయ్యారు. 24 మంది నక్సలైట్లు లొంగిపోయి జన జీవన స్రవంతిలోకి తిరిగి రావాలని నిర్ణయించుకున్నారు. లొంగిపోయిన నక్సలైట్లలో నలుగురు జోనల్ కమాండర్లు, ఒక సబ్ జనరల్ కమాండర్ ముగ్గురు ఏరియా కమాండర్లు ఉన్నారు.

# పోషక పక్షంలో భాగంగా చిరుధాన్యాలపై అవగాహన

**అంగన్వాడి టీచర్ అంబాల విజయ**




**ఎల్కతుర్తి, ఏప్రిల్ 21**
హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంగన్వాడి మొదటి సెంటర్లోని అంగన్వాడి టీచర్ అంబాల విజయ ఆధ్వర్యంలో పోషక పక్షంలో బాగంగా చిరు ధాన్యలపై అవగాహనా నిర్వహించారు. అనంతరం అంబాల విజయ మాట్లాడుతూ పోషణ పక్షం సందర్భంగా తల్లులతో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించి చిరుధాన్యాలతో భోజనం చేసి చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. చిరుధాన్యాలు అంటే రాగులు, సజ్జలు, అరకలు, కొర్రలు, తెల్ల జొన్నలు ఇలాంటి పదార్థాలను తప్పక తినాలి రాగుల జావా గడక లాంటి చపాతీలు వివిధ రకాల పదార్థాలను చేసుకొని తినాలి దీనివల్ల జరిగే మంచి లాభాలు బీపీ షుగర్ మధుమేహం లాంటివి తగ్గించవచ్చు అని అన్నారు. ఇంకా కూరగాయలతో పిల్లలకు వేషధారణ వేసి కూరగాయల ప్రాముఖ్యత గురించి వివరించారు వంకాయల లో ఐరన్ ఉంటుంది పాలు కోడిగుడ్లల్లో క్యాల్షియం ఉంటుంది. అలాగే బెల్లం పల్లీలు నువ్వులు ఇలాంటి మునిగాకు కూడా చాలా ముఖ్యమైన పదార్థాలు గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్న పిల్లలకు కిశోర బాలికలు అందరూ పోషకాహారాలు ఉన్న పదార్థాలు తినాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబాల రూప, జమున, ఇల్లందుల లక్ష్మి, అంబాల సుమలత, సుకన్య, సాంబలక్ష్మి, రచన, గౌతమి, అశ్విని, ఆయాలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101